మున్నూరుకాపు రాష్ట్రకార్యవర్గ సమావేశం

ఖలీల్‌వాడి, జనవరి 21 : మున్నూరుకాపు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం, రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నగరంలోని మున్నూరు కాపు కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఏనుగుల సత్యనారాయణ, ధర్మపురి సురేందర్, రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ బాల శ్రీనివాస్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మున్నూరు కాపులు ఐక్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఆర్మూర్ శ్రావణ్‌కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆంజనేయులు, ముఖ్య సలహాదారులు ఆకుల ప్రసాద్, సహాధ్యక్షులు జీలకర్ర కిషన్, పెద్దల నాగరాజు, సలహాదారులు నేతికుంట శేఖర్, చిట్టి నారాయణరెడ్డి, అబ్బాయి లింబాద్రి, ఉపాధ్యక్షులు హరిచరణ్, రెంజర్ల నరేశ్, నిర్వహణ కార్యదర్శి వాసు, సంయుక్త కార్యదర్శి సిర్ప రాజు పటేల్, అర్జున్ శేఖర్, ఆకుల పుష్పకుమారి పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

కంఠేశ్వర్, జనవరి 21 : నగరంలో జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సమావేశాన్ని ఆదివారం నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డాక్టర్ హరికృష్ణ, కార్యదర్శిగా మహ్మద్ యాసిన్‌ను ఎన్నుకున్నారు. రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అబ్జర్వర్ శ్రీనివాస్, విష్ణువర్ధన్, బొబ్బిలి నర్సయ్య, ప్రశాంత్, హ్యాండ్‌బాల్ సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యోగాలను భర్తీ చేయాలి'

సిరికొండ, జనవరి 21 : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని పీవైఎల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎలకంటి రాజేందర్ డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దవాల్గోట్‌లో పీవైఎల్ యువజన సంఘ సమావేశాన్ని ఉపాధ్యక్షుడు ప్రేమ్‌సింగ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీచేయాలన్నారు. దేశంలో సగం జనాభా యువత ఉందని, వారికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బెల్ట్ షాపులను రద్దుచేయాలని, డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాలను అరికట్టాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి బాల్‌కిషన్, వినోద్, రాజశేఖర్, సురేశ్, సాగర్, హరికృష్ణ, సతీశ్ పాల్గొన్నారు.

క్రీడాకారుడికి సన్మానం



అశోక్‌ను సన్మానిస్తున్న నాయకులు

వేల్పూర్, జనవరి 21: కొంతకాలంగా పరుగుపందెం పోటీల్లో రాణిస్తున్న మండల కేంద్రానికి చెందిన (కామారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న) గుగ్లిల అశోక్‌ను ఆదివారం వేల్పూర్ బీసీ కాలనీలోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యుడు రేగుళ్ల రాములు, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ మొండి అశోక్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సర్వాంగ సుందరంగా రామాలయాలు

కమ్మర్‌పల్లిలో ముస్తాబైన రామాలయం

నగరంలో ఇంటింటికీ రామ జెండాలను అందిస్తున్న భక్తులు

నేడు ప్రత్యేక పూజలు, అన్నదానాలు

ధర్పల్లి/ ఖలీల్‌వాడి/ వినాయక్‌నగర్/కమ్మర్‌పల్లి/వేల్పూర్/మోర్తాడ్, జనవరి 21 : అయోధ్యలో నేడు (సోమవారం) నిర్వహించనున్న బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం సందర్భంగా ఊరూరా సందడి నెలకొన్నది. జిల్లాలోని రామాలయాలను ప్రత్యేక పూజల కోసం ముస్తాబు చేశారు. అన్ని రామాలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ధర్పల్లి మండల కేంద్రంలోని రామాలయంలో సుమారు 8 వేల మంది భక్తులకు అన్నదానం చేసేందుకు ఏర్పాట్లు చేశామని నిర్వాహకులు తెలిపారు. డిచ్‌పల్లి, ఇందల్వాయి మండలాల్లోని రామాలయాలను ముస్తాబు చేశారు.

నగరంలోని శ్రీరామకృష్ణ విద్యానికేతన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక శోభాయాత్రను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సీతారాములతోపాటు లక్ష్మణుడు, హనుమాన్ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని మాట్లాడారు. పిల్లలకు మన సంస్కృతీ సంప్రదాయాలు బోధించాలన్నారు.

మోస్రా మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న సెంట్రల్ లైటింగ్ స్తంభాలను భారీ కాషాయ వస్త్రాలతో అలంకరించారు.

జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మంచాల జ్ఞానేందర్.. శ్రీరాముడి ఫొటోతో ఉన్న కాషాయ జెండాలను యువకులకు పంపిణీ చేశారు. జెండాలను ఇండ్లపై కట్టాలని సూచించారు.

కమ్మర్‌పల్లి మండలంలో సోమవారం పలు ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. గ్రామాల్లోని రోడ్లు, రామాలయాలను తోరణాలతో ముస్తాబు చేశారు. దుకాణాల వద్ద ఆధ్యాత్మిక జెండాల విక్రయాల సందడి నెలకొంది.

వేల్పూర్ మండలంలోని వివిధ గ్రామాలు జెండాలు, తోరణాలతో కాషాయమయంగా మారాయి. సోమవారం ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రధాన కూడళ్ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని రామాలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. సాయంత్రం గ్రామంలోని గ్రామ చావిడి నుంచి ప్రధాన వీధుల గుండా బీసీ కాలనీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహిస్తారు. అంబేద్కర్ విగ్రహం సమీపంలోని జంబిహనుమాన్ కమాన్ కాషాయరంగులలో తీర్చిదిద్దారు.

అయోధ్యకు చేరిన మంగిరాములు మహరాజ్

కమ్మర్‌పల్లిలో షాపుల ఎదుట కాషాయ జెండాలు

నేడు మద్యం, మాంసం విక్రయాలు బంద్

అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ఉన్నందున మోర్తాడ్ మండల కేంద్రంలో మద్యం, మాంసం విక్రయాలను బంద్ చేస్తున్నట్లు గ్రామఅభివృద్ధి కమిటీ ఆదివారం తీర్మానించింది. గ్రామస్తులంతా సహకరించాలని కోరింది. రామమందిరంలో రామాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, భక్తులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

మంగి రాములు మహరాజ్‌కు స్వాగతం

నందిపేట్, జనవరి 21: అయోధ్య బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి వెళ్లిన కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహరాజ్‌కు అయోధ్య విమానాశ్రయంలో రామాలయ నిర్వాహకులు స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించారు. అనంతరం మహరాజ్ రామాలయం వద్ద వివిధ పూజా కార్యక్రమాలకు అక్కడి స్వామిజీలతో కలిసి హాజరయ్యారు. ప్రత్యేక విడిది కోసం మహరాజ్‌కు అయోధ్య తీర్థ ట్రస్ట్ 426 నంబర్ పాస్‌ను కేటాయించింది.

అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

కోటగిరి, జనవరి 21 : అర్హులైన ప్రతిఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించాలని బాన్సువాడ నియోజకవర్గ ఈఆర్‌వో, ఆర్డీవో భుజంగరావు అన్నారు. ఈనెల 20, 21న చేపట్టిన ఓటరు నమోదు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కోటగిరి, పొతంగల్‌లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన ఆదివారం పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత మంది కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నారో బీఎల్వోలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్లు ప్రభాకర్, రమేశ్, బీఎల్వోలు ఉన్నారు.

ముగిసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

కోటగిరి, జనవరి 21 : కోటగిరి మండల కేంద్రంతోపాటు ఎక్లాస్‌పూర్‌లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన

ధర్పల్లి, జనవరి 21 : మండలంలోని ధనంబండ తండాలో నిర్వహిస్తున్న నర్సరీని ఎంపీడీవో లక్ష్మణ్ ఆదివారం పరిశీలించారు. వేసవి కాలం సమీపిస్తుండడంతో నర్సరీల్లోని మొక్కలు ఎండిపోకుండా ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. వానకాలంలో నాటేందుకు మొక్కలను సిద్ధం చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో ఆదేశించారు.

విరాళం అందజేత

జక్రాన్‌పల్లి, జనవరి 21 : మండలంలోని తొర్లికొండ గ్రామానికి చెందిన శిలాతీర్థ వేంకటేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందని బొజ్జ సంజీవ్‌గౌడ్ రూ.25,116 ఆదివారం విరాళం అందజేశారు. నగదును ఆలయ కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అన్వేశ్‌రెడ్డి, లింగారెడ్డి, యోగానందగౌడ్, సభ్యులు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, సిబ్బంది

వినాయక్‌నగర్, జనవరి 21 : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ సూచించారు. రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా నగరంలోని రైల్వేస్టేషన్ వద్ద ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై ఆదివారం అవగాహన కల్పించారు. ఆటోను నడిపే సమయంలో డ్రైవర్లు యూనిఫాం ధరించాలని, డ్రైవింగ్‌లైసెన్స్‌తోపాటు ఆర్‌సీ, ఇన్సూరెన్స్ పత్రాలను వెంట ఉంచుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆటో నడిపేవారు పోలీసులు జారీ చేసే ఆటో టాప్ నంబర్‌ను పోలీస్‌స్టేషన్ల నుంచి తీసుకోవాలని సూచించారు.

కళ్యాపూర్‌లో రక్తదాన శిబిరం

రక్తదానం చేస్తున్న యువకులు

రెంజల్, జనవరి 21: మండలంలోని కళ్యాపూర్ గ్రామంలో ఆదివారం స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతిలను పురస్కరించుకొని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 30 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు నల్ల నవీన్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కాశం సాయిలు, వినోద్, సంతోష్, శివకుమార్, అచ్యుత్, గంగా ప్రసాద్, వేణు, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- ఆర్మూర్‌టౌన్,జనవరి21: అయోధ్యలోని రామ మందిరంలో సోమవారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహిస్తున్నందున భక్తులు ప్రతి ఇంట్లో 5 దీపాలను వెలిగించాలని పట్టణంలోని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యుడు నిఖిల్ తెలిపారు. ప్రతి ఇంటి పై రాముని జెండాను ఏర్పాటు చేయాలని సూచించారు.
- ఆర్మూర్‌టౌన్,జనవరి21: ఆలూర్ మండల కేంద్రంలో సోమవారం నుంచి భీమన్న ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు భీమన్న (ఆదివాసి) ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.
- ఆర్మూర్‌టౌన్, జనవరి21: పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛ కాలనీ, సమైక్య కాలనీ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలోని రోడ్లు, ఉద్యానవనాలు, మరుగు కాలువలు, సామాజిక భవనం, హనుమాన్ ఆలయ పరిసరాలను శుభ్రం చేసినట్లు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోసకొండ అశోక్ తెలిపారు.
- మాక్లూర్, జనవరి21: మండలంలోని మాదాపూర్‌లో ఆదివారం హన్మాన్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో రామ ధజ్వాలు(పతాకాలు) ఇంటింటికీ తిరుగుతూ అందజేశారు. అయోధ్యలో సోమవారం నిర్వహించనున్న రామ మందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటిపై రామ జెండాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.
- మాక్లూర్, జనవరి21: మానిక్‌బండార్ ఆర్టీసీ కాలనీ అభివృద్ధి కమిటీని కాలనీవాసులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సురేశ్ రాజేందర్, ప్రధాన కార్యాదర్శిగా రోహిత్, కోశాధికారిగా సుమన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులను కాలనీ వాసులు సన్మానించారు.
- ఏర్గట్ల, జనవరి 21: సోమవారం అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ఆయాలను ఎస్సై మచ్చేందర్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. పూజాకార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని గ్రామస్తులకు సూచించారు.
- నందిపేట్, జనవరి 21: మండల కేంద్రంలో రామ మందిర కమిటీ ఆధ్వర్యంలో శోభాయాత్రను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై రాహుల్ సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హిందు, ముస్లిం పెద్దలతో ఆదివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
- శక్కర్‌నగర్/బోధన్ రూరల్/బాల్కొండ, జనవరి 21: బోధన్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని తహసీల్దార్ కె.గంగాధర్ తనిఖీ చేశారు. ఇప్పటి వరకు స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఆయా కేంద్రాల బీఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. బోధన్ మండలంలోని కల్దుర్కి, రాంపూర్ గ్రామాల్లోని పోలింగ్‌బూత్‌లతో నిర్వహించిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని తహసీల్దార్ కె.గంగాధర్ తనిఖీ చేశారు. బాల్కొండ మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్, సురేశ్, బీఎల్‌వోలు సిబ్బంది పాల్గొన్నారు.
- మాక్లూర్ , జనవరి 21: కొత్తపల్లి శివారులో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ ఏసీపీ రాజశేఖర్ రాజు, సీఐ అంజయ్య సిబ్బంది ఆధ్వర్యంలో మెరుపుదాడి నిర్వహించి రూ.10,520 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు. 8మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.
- రెంజల్, జనవరి21: కందకుర్తి గ్రామ సమీపంలోని గోదావరి నదిలోని పురాతన శివాలయం క్రమంగా బయట పడుతున్నది. పర్వదినాల్లో పూజలు నిర్వహించే భక్తులకు పురాతన శివాలయంలోని నందీశ్వరుడిని దర్శించుకునే భాగ్యం కల్గింది.
- శక్కర్‌నగర్/ఆర్మూర్‌టౌన్/ఖలీల్‌వాడి, జనవరి 21: లెనిన్ వర్ధంతిని ఆదివారం బోధన్ తట్టికోట్‌లో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేశ్, నాయకులు పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని యానం గుట్ట సుందరయ్య కాలనీలో లెనిన్ చిత్ర పటానికి సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేశ్ స్థానికులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో లెనిన్ వర్ధంతిని నిర్వహించారు.

ఆలయాల్లో శ్రమదానం

మహాగణపతి ఆలయ ఆవరణను శుభ్రం చేస్తున్న స్వయం సేవకులు

సుభాష్‌నగర్/చందూర్, జనవరి 21 : అయోధ్య లో రాముడి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్ని ఆలయాలను శుభ్రం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా నగరంలోని నీలకంఠేశ్వర ప్రభాత్ శాఖ ఆధ్వర్యంలో గూపన్‌పల్లిలోని మహాగణపతి ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛతాసేవా కార్యక్రమాన్ని స్వయం సేవకులు ఆదివారం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని చెత్తను ఏరివేసి, పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో సీనియర్ స్వయం సేవక్ భోగ భూమేశ్వర్, ప్రసాద్, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీపతి, విజయ్ పాల్గొన్నారు. చందూర్ మండల కేంద్రంలోని రామాలయాన్ని పలువురు నాయకులు, గ్రామస్తులు శుభ్రం చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ నాయకుడు శ్రీనివాస్‌గార్గె పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో చేపట్టే పూజా కార్యక్రమాలకు రూ. 11 వేలు విరాళం అందజేశారు.

రుద్రూర్ ఎస్సైగా మహేందర్

రుద్రూర్, జనవరి 21 : రుద్రూర్ ఎస్సైగా మహేందర్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన ఎస్సై నీరేశ్ ట్రైనింగ్ కోసం వెళ్లగా.. ఉన్నతాధికారుల ఆదేశాలకు మేరకు ఆయన స్థానంలో బోధన్ టౌన్‌లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న మహేందర్ బాధ్యతలు స్వీకరించారు.

నేడు మోస్రా, జాకోరా రామాలయాలకు పోచారం శ్రీనివాసరెడ్డి రాక

చందూర్/వర్ని, జనవరి 21 : మోస్రా మండలకేంద్రంలోని రామాలయంలో నేడు (సోమవారం) నిర్వహించే ప్రత్యేక పూజలకు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు ఎంపీపీ పిట్ల ఉమాశ్రీరాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

వర్ని మండలం జాకోరా గ్రామంలోని రామాలయంలో నిర్వహించే ప్రత్యేక పూజల్లో పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొంటారని ఎంపీపీ మేక శ్రీలక్ష్మి వీర్రాజు తెలిపారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బడాపహాడ్ దర్గా వద్ద ఉర్సు సైతం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

నేడు వేల్పూర్‌కు వేముల ..

వేల్పూర్, జనవరి 21: అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని సోమవారం వేల్పూర్ మండల కేంద్రంలో నిర్వహించనున్న వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొంటారు.

సాధనాశూరుల కళాప్రదర్శన

సాధనాశూరుల విన్యాసాలను తిలకిస్తున్న గ్రామస్తులు

రుద్రూర్, జనవరి 21 : మండలకేంద్రంలోని గాంధీచౌక్ వద్ద సాధనాశూరులు తమ కళాప్రదర్శనను ఆదివారం నిర్వహించారు. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విన్యాసాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. తమ పూర్వీకుల నుంచి వస్తున్న ఈ కళాప్రదర్శన అంతరించిపోకుండా కళా ప్రదర్శనలు చేపడుతున్నట్లు వారు తెలిపారు.

ప్రశాంతంగా నిర్వహించాలి

శక్కర్‌నగర్, జనవరి 21: బోధన్ పోలీస్ సర్కిల్ పరిధిలోని ఆలయాల్లో సోమవారం నిర్వహించనున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రశాంతంగా వాతావరణలో నిర్వహించుకోవాలని బోధన్ ఏసీపీ కేఎం కిరణ్‌కుమార్ సూచించారు. ఆదివారం బోధన్‌లోని ఏసీపీ కార్యాలయంలో పలు ఆలయాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. ప్రతి ఆలయం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. బోధన్‌లోని వివిధ ఆలయాల్లో సోమవారం పూజలు, అన్నదానం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు పోలీసులకు తెలిపారు. సమావేశంలో బోధన్ పట్టణ సీఐ వీరయ్య, రూరల్ సీఐ జి.శ్రీనివాస రాజు, పలువురు ఎస్సైలు, ఆలయాల నిర్వాహకులు పాల్గొన్నారు.

బోధన్‌లో ఉమ్మడి జిల్లా ఖోఖో పోటీలు

ఖోఖో పోటీలను క్రీడా పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్డీవో రాజాగౌడ్

బోధన్, జనవరి 21: బోధన్ పట్టణ శివారులోని కమ్మ సంఘం భవనం మైదానంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు 56వ సీనియర్ ఉమ్మడి జిల్లా ఖోఖో చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను బోధన్ కమ్మ సంఘం, కాకతీయ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో జిల్లా ఖోఖో అసోసియేషన్ నిర్వహించింది. ఉమ్మడి జిల్లాలోని 15 పురుషుల జట్లు, 12 మహిళల జట్లు పాల్గొన్నాయి. ఈ పోటీలను ఉదయం బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతారని అన్నారు. ఖోఖో పోటీల నిర్వహణను బోధన్ కమ్మ సంఘం అధ్యక్షుడు పల్లెంపాటి శివన్నారాయణ, సంఘం ప్రతినిధులు దావులూరి హరనాథ్‌బాబు, కోశాధికారి శ్రీధర్, ప్రతినిధులు పి.గాంధీ, ఈవీ రంగారావు, పీవీ సుబ్బారావు తదితరులు పర్యవేక్షించారు. పోటీల ముగింపు వేడుకలో బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు, బహుమతులను అందించారు. అంతకుముందు ఆయన ఖోఖో పోటీల ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించారు. ముగింపు వేడుకలో సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలను బోధన్‌లో నిర్వహించేందుకు కృషిచేస్తానని అన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

బహుమతులను ప్రదానం చేస్తున్న సర్పంచ్

రెంజల్, జనవరి 21: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఎంపీపీ రజిని కిశోర్, సర్పంచ్ రమేశ్‌కుమార్ ప్రారంభించారు. గడ్డం జనార్దన్‌రెడ్డి స్మారకార్థం నిర్వహించిన బాల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, రంగోళీ పోటీల్లో గెలుపొందిన వారికి ముఖ్య అతిథిగా హాజరైన పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి , గౌరవ అధ్యక్షుడు శంకర్ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్సై ఉదయ్‌కుమార్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు తాళ్ల సోమలింగంగౌడ్, హెచ్ఎం ఆంజనేయులు, పీఈటీలు శ్యామ్, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలోని శ్రీ విజయసాయి హైస్కూల్‌లో ఆదివారం 'గ్రాండ్ పేరెంట్స్ డే' ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల తాతలు, నానమ్మలు, అమ్మమ్మలను వేదికపై శ్రీ విజయసాయి హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణమోహన్, పీఆర్వోవో ఐఆర్ చక్రవర్తి, హైస్కూల్ ప్రతినిధులు సువర్చల, ప్రసూన తదితరులు సన్మానించారు. విద్యార్థులు తల్లులు, సంరక్షులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. వ్యక్తిత్వ వికాస నిపుణుడు పోకల సుబ్బారెడ్డి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

– బోధన్, జనవరి 21

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, UMARMOIZ AHMED S/o. KHAJA MOIZUDDIN AHMED MOHAMMED (Old Name) R/o.H.No.4-11-10,Islampura, Kamareddy (V&M) Dist.I have changed my name as "UMAR MOIZ AHMED S/o MK MOIZ AHMED" (New Name) as per my Aadhar & SSC memo.
NTZ-324654

మెమో పోయినది

★కే.రేణుక తండ్రి హనుమంతు ఇ.నెం.5-71/12 గ్రా॥& మం॥ బిచ్కుంద, జి॥ కామారెడ్డి నా యొక్క ఒరిజినల్ పదవతరగతి మెమో, ఇంటర్మీడియట్ వెరిమోలు తేది:11-12-2023 న బిచ్కుంద నుండి బాన్సువాడకు బస్సులో వెళ్ళేటప్పుడు పోయినవి. దొరికినవారు సంప్రదించు సెల్: 80082 03608
NTZ-324655

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను